


# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు    Cell: 8019014080    rambabumediahouse@gmail.com    శుక్రవారం 15- నవంబరు- 2024








POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

RAMBABU
MEDIA HOUSE
Complete Cinema Package

BEST PRICE



rambabumediahouse@gmail.com
Ph: 8019014080
Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73
amazon prime video hungama MX PLAYER airtel xstream Vi
DIGITAL SCREENING ASSISTANCE
SANDHYA MOTION PICTURES
URVASI

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM




# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper





ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | శుక్రవారం 15- నవంబరు- 2024


## 'రాబిన్‌హుడ్' అడ్వెంచర్ అండ్ హైలీ ఎంటర్ టైనింగ్ టీజర్ విడుదల



నితిన్ హీరోగా, వెంకీ కుడుముల దర్శకత్వంలో రూపొందుతున్న హీస్ట్ కామెడీ చిత్రం 'రాబిన్‌హుడ్' డిసెంబర్ 25న విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఇటీవల టీజర్ విడుదలైంది, ఇందులో డేరింగ్ రాబిన్ హుడ్ పాత్రలో నితిన్ స్టైలిష్ లుక్స్‌తో ఆకట్టుకున్నారు. అతను సంపన్నులపై దాడులు చేసి డబ్బు సంపాదించ చడమే లక్ష్యంగా ఉన్న చోరగా కనిపిస్తాడు. వినోదం, యాక్షన్ అంశాలతో నిండిన ఈ టీజర్ ప్రేక్షకులను ఆసక్తిగా ఉంచింది. శ్రీలీల, రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం జీవీ ప్రకాష్ కుమార్, నిర్మాతలు నవీన్ యెర్నేని, వై. రవిశంకర్.

## 'తెలియదు..గుర్తులేదు..



నివాస్, అమితశ్రీ జంటగా నటిస్తున్న చిత్రం 'తెలియదు.. గుర్తులేదు.. మర్చిపోయా'ని వెంకటేశ్ వీరవరపు దర్శకత్వం లో శరత్ చెన్నా నిర్మిస్తున్నారు. గురువారం హైదరాబాద్‌లో ఈ సినిమా ముహూర్తం జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి రఘు బాబు క్లాప్ ఇవ్వగా, ఆర్.పి. పట్నాయక్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. పూర్తి స్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో 30ఇయర్స్ పృథ్వి, వినోద్ కుమార్, రఘు బాబు కీలక పాత్రల్లో నటిస్తు న్నారు. సినిమాటోగ్రఫీ అభిలాష్. ఎం, సంగీతం అజయ్ పట్నా యక్, నిర్మాణం చెన్నా క్రియే షన్స్.

## బెల్లంకొండ సాయి శ్రీనివాస్, విజయ్ కనకమేడల విడుదల చేసిన టర్నింగ్ పాయింట్ ఫస్ట్‌లుక్



త్రిగుణ్ హీరోగా, హెబ్బా పటేల్, ఇషా చావ్లా, వర్షిణి హీరోయిన్స్‌గా నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'టర్నింగ్ పాయింట్' చిత్రానికి కుహన్ నాయుడు దర్శకత్వం వహిస్తుండగా, స్వాతి సినిమాస్‌పై సురేష్ దత్తి నిర్మిస్తున్నారు. మాస్ స్టార్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్, దర్శకుడు విజయ్ కనకమేడల ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో త్రిగుణ్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నాడు. సస్పెన్స్ మరియు యాక్షన్ అంశాలు ఉన్న ఈ కథ, ప్రేక్షకులను ఉత్కంఠకు గురి చేస్తుందని దర్శకుడు అన్నారు.

## ధర్మో రక్షతి రక్షితః



జగదీష్ ఆమంచి హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం 'యముడు'. శ్రావణి శెట్టి కథానాయికగా నటిస్తుండగా, 'ధర్మో రక్షతి రక్షితః' అనేది ఉపశీర్షిక. సమాజంలో ధర్మవిరుద్ధంగా బతికే వారికి గరుడపురాణం ప్రకారం యముడు శిక్షలు ఎలా అందిస్తాడన్నది కథాంశం. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా నిర్మాత రాజ్ కందుకూరి ఫస్ట్‌లుక్‌ని విడుదల చేసి, టీమ్‌కి అభినందనలు తెలిపారు.

## 'వికటకవి' ఆడియెన్స్‌కు ఓ డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్‌నిచ్చే పీరియాడిక్ సిరీస్: డైరెక్టర్ ప్రదీప్ మద్దాలి

నవంబర్ 28న ZEE5లో తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమిం గ్ కానున్న వెబ్ సిరీస్ 'వికటకవి' ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, రామ్ తాళ్లూరి నిర్మాణంలో రూపొందిన ఈ పీరియాడిక్ డి టెక్టివ్ డ్రామా 1940, 1970ల కాలాల్లో సాగే కథతో మన ముందుకు రానుంది. తెలంగాణ నేపథ్యంలో, ఆ కాలంలో జరిగిన ఇన్వెస్టిగేషన్ కథాంశంతో సాగే ఈ సిరీస్‌లో పురాతన తెలుగు వాతావరణం, సంస్కృతిని ప్రతిబింబించే విధంగా కథనం రిచ్‌గా మలచబడింది. దర్శకుడు ప్రదీప్ మద్దాలి ఈ ప్రాజెక్ట్‌ను ఎంతో నైపుణ్యంగా డిటైల్స్‌లో పెట్టి రూపొందించారు. పాతకాలపు ఆర్ట్ డిజైన్, పల్లెటూరి వాతావరణం, ప్రత్యేకమైన కాస్ట్యూమ్స్‌కి అధిక ప్రాధాన్యం ఇచ్చి ఆ కాలాన్ని పునరావృతం చేయడానికి ప్రయత్నించారు. థ్రిల్లింగ్, సస్పెన్స్ అంశాలతో పాటు, అప్పటి తెలంగాణ సంస్కృతి, సామాజిక పరిస్థితులను ప్రతిబింబిస్తూ ప్రేక్షకులను అలరించనుంది. సాంకేతికంగా అత్యుత్తమంగా రూపొందిన 'వికటకవి'లో చక్కటి సౌండ్ డిజైన్, బ్యాక్‌గ్రౌండ్



స్కోర్‌తో కథను ప్రోత్సహించే విధంగా పని చేశారు.



## ఇన్‌స్టా బ్రేక్ ప్రకటించిన కేతికా శర్మ

తెలుగు చిత్రసీమలో తన ప్రత్యేక శైలితో ఆకట్టుకుంటున్న నటి కేతికా శర్మ అభిమానుల మనసులు దోచేస్తుంటుంది. 2023లో ఆమె 'బ్రో' అనే చిత్రంలో సాయి ధరమ్ తేజ్, పవన్ కల్యాణ్‌తో కలిసి నటించింది. ఈ చిత్రాన్ని సాముద్రఖని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. సోషల్ మీడియాలో తన స్టైలిష్ ఫోటోలను షేర్ చేస్తూ, కేతికా అభిమానులను ఆకర్షిస్తుంది. ఇటీవల ఆమె బ్లాక్ డ్రెస్‌లో ఒక ఫోటోను షేర్ చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌కు తాత్కాలిక విరామం ప్రకటిస్తూ "లవ్ అండ్ లైట్" అని రాసి, త్వరలోనే తిరిగి వస్తానని తెలిపింది.